

## మాగి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు

### వైభవంగా భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం

నిజాంసాగర్, ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) మండలంలోని మాగి గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా భక్తి శ్రద్ధలతో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచి హనుమాన్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆలయ ప్రాంగణంలో భజనలు, ప్రదక్షిణలు నిర్వహించి, గ్రామమంతా భక్తి మయంగా మారింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొని పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి చికోటి నాగలక్ష్మి జయ ప్రదీప్ ఆధ్వర్యంలో హనుమాన్ స్వామి భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి స్వయంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి చికోటి నాగలక్ష్మి జయ ప్రదీప్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి మనకు భక్తి, సేవా భావాలను పెంపొందించే పవిత్ర దినం. ఇలాంటి సందర్భాల్లో సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. అలాగే అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు మనుషుల మధ్య ఐక్యతను పెంచుతాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం భక్తి, ఐక్యత నడుమ శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## గోపాల్పేట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా సూర్యపల్లి రాజు నియామకం



నాగిరెడ్డిపేట్, వుదయం నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా సూర్యపల్లి రాజును నియమిస్తూ గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూర్యపల్లి రాజు, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులకు, గోపాల్పేట్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, గ్రామ అభివృద్ధి కోసం పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, గోపాల్పేట్ ఉపసర్పంచ్ గులాం హుస్సేన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమామ్ సాబ్, మాజీ గ్రామ అధ్యక్షుడు శేఖర్, మండల కోఆర్డినేటర్ యాదగిరి, కలిమ్, అలీమ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చీడపురుగు తో కాంగ్రెస్‌కు నష్టం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రవి గౌడ్**

**యువత ముందుకు రావాలి అహంకార నేతల్ని తిప్పికొట్టాలి**



జైపూర్ ఏప్రిల్ 2:(వుదయం విలేకరి)జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసిన కార్యకర్తలను అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని పార్టీ సీనియర్ నాయకుడు వేముల రవి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువతను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని ముఖ్యంగా ఎలక్షన్ల సమయంలో పార్టీని బలోపేతం చేయడంలో తాను కీలక పాత్ర పోషించి యువకులను పెద్ద ఎత్తున పార్టీలో చేర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం మండలంలో ఒక వ్యక్తి చీడపురుగు లా వ్యవహరిస్తూ పార్టీకి నష్టం కలిగిస్తున్నాడని ఆరోపించారు. ఆ వ్యక్తి అహంకార ధోరణితో అన్నీ నాకే కావాలి యువకులు నా కిందే ఉండాలి అన్నట్లుగా ప్రవర్తిస్తూ ఇతర నాయకులు కార్యకర్తలపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. ఈ విధమైన వైఖరి వల్ల పార్టీలో విభేదాలు పెరిగి కార్యకర్తల ఉత్సాహం తగ్గిపోతుందని రవి ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ సంపాదనల కోసం పార్టీని వాడుకుంటూ వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తుల కింద యువత పనిచేయాల్సిన అవసరం లేదని అభిమానంతో ముందుకు వచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే ఐకమత్యం అత్యవసరమని పేర్కొన్న రవి, నిజాయితీగా పనిచేసే నాయకులకు అవకాశాలు కల్పించాలని కోరారు. పార్టీకి నష్టం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్



నిజాంసాగర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ తెలిపారు. గురువారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని తమ ధాన్యాన్ని నేరుగా విక్రయించి లాభపడాలని సూచించారు. రైతు కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా చర్యలు తీసుకోవడం మా ప్రభుత్వ బాధ్యత రైతు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. అచ్చంపేట ప్రాథమిక సహకార సంఘం సీఈవో సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, సంఘం పరిధిలోని అచ్చంపేట, ఆరేడు, గోర్గల్, మంగళూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్‌ను పొందాలని ఆయన సూచించారు.

అలాగే ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, బీ గ్రేడ్‌కు రూ. 2369 మద్దతు ధర ప్రకటించినట్లు వెల్లడించారు. సన్న రకం ధాన్యానికి అదనంగా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు మధ్యవర్తులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే తమ ధాన్యాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి మంద బలరాం, సర్పంచ్ సంకు లక్ష్మయ్య, సీఈవో సంగమేశ్వర్ గౌడ్, నాయకులు బంగ్లా ప్రవీణ్ కుమార్, చాకలి రమేష్, గుమస్తా శ్రీనివాస్, మంగలి ఎల్లయ్య, రాములు, అలాగే పలువురు రైతులు, ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.



## అంజనేయ స్వామికి కలెక్టర్ కె. హరిత పూజలు



ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి):హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని కేస్లాపూర్ అంజనేయ స్వామి ఆలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కె. హరిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా స్వామివారికి నిర్వహించిన అభిషేకాలు, అర్చనలు కార్యక్రమాలలో కలెక్టర్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ కు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారం, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువత

రామకృష్ణాపూర్/ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి) :మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి కార్మికుడు రామకృష్ణాపూర్లోని సి హెచ్ పి నందు విధులు నిర్వహించే మాసు తిరుపతి తల్లి లక్ష్మి ఇటీవల ఇంట్లో కింద జారిపోవడంతో ఆమె తలకు బలమైన గాయాలు కావడంతో హుటా హుటిన సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి సర్జరీ నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం రెండు యూనిట్లు కావాలని బంధువులకు తెలియజేయడంతో వారు స్థానికంగా రామాలయం ప్రాంతంలో ఉండే షారున్ రాజుకి సమాచారం అందించడంతో అయన రామాలయం యూత్ ఆర్గనైజేషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి దండు సదానందంకు తెలపడంతో వెంటనే స్పందించిన తాను, మందమర్రిలో ఉండే కే. తిరుపతి మిత్రుడుతో కలసి "రెండు యూనిట్ల" ఏ పాజిటివ్ రక్తాన్ని ఏరియా ఆస్పత్రిలో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న పేషెంట్ లక్ష్మికి గురువారం రోజున రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. దీంతో వారి కుటుంబ సభ్యులు వారిద్దరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన



మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ఎవరికైనా బ్లడ్ కావాలంటే తమ నంబర్ 9133930348 కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

## నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల /ఏప్రిల్ 2, 2026(వుదయం ప్రతినిధి) తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో మండల, జిల్లా స్థాయిలో అవగాహన శిబిరాలు నిర్వహించాలని, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఉపాధి అవకాశాల సమాచారాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, కార్యాలయాల నోటీసు బోర్డులలో ప్రదర్శించాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ద్వారా దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, విద్యాసంస్థల ప్రిన్సిపాల్ లు అర్హులైన విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు సమాచారం అందించాలని తెలిపారు. పలు దేశాలలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను అర్హత గల మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జర్మనీ దేశంలో నర్సింగ్, ఎలక్ట్రికల్/పవర్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలు, ఖతర్- దోహా దేశంలో నర్సింగ్ ఉద్యోగాలు, గ్రీస్ దేశంలో హాస్పిటాలిటీ, హౌస్ కీపింగ్, వెయిటర్లు, బార్బెండర్లు, వంట మనుషులు, హోటల్ రిసెప్షనిస్ట్, స్పా థెరపిస్టులు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, లైఫ్ గార్డులు, గార్డెనర్లు, బెల్ బాయ్స్, ఫిషర్ మెన్ ఇతర ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగాల సంబంధిత విద్యార్హతలతో పాటు అభ్యర్థుల వయసు 21 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం కలిగి ఉండాలని, 2, 3 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, వసతి, ఆహారం, మెడికల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ బయోడేటా/సి వి ను వెంటనే "శీఎఌశీఎస్త్రశ్రీశీఏఖశ్రీఏస్త్రఏఖఅశ్రీ.ఏశీఎ, "శీఎఌశీ.తీవంబఎవఏస్త్రఖిఅశ్రీ.ఏశీఎ లకు మెయిల్ చేయవచ్చని, ఇతర వివరాలకు 9440048590, 9440049937, 9440051452, 8919047600 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఆర్ ఎం గా విజయభాను బాధ్యతల స్వీకారం



ఆదిలాబాద్ :ఆర్టీసీ ఆదిలాబాద్ ప్రాంతీయ మేనేజర్ (ఆర్.ఎం)గా విజయభాను బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు కృషి చేస్తామని విజయభాను తెలిపారు.

ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందించడం, ఆర్టీసీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.ఎం (ఆపరేషన్స్) డి. శ్రీహర్ష, డిప్యూటీ ఆర్.ఎం (మెయింటెనెన్స్) ఎస్. రామయ్య, ఆదిలాబాద్ డిపో మేనేజర్ జి. ప్రతిమారెడ్డి పాల్గొన్నారు.

## డా. పైడి ఎల్లారెడ్డికి అభినందనలు తెలిపిన మండల నాయకులు



నాగిరెడ్డిపేట్, వుదయం:నాగిరెడ్డిపేట్ మండలానికి చెందిన నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన డా. పైడి ఎల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకురాలు కొండ మీరాతాయి, మాజీ ఎంపిటిసీలు హనుమాన్లు, దేవిసింగ్, మాజీ ఎంపీపీ రాజు కలిసి ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మరింత బాధ్యతతో పనిచేసి పార్టీకి, ప్రజలకు సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

## లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు

***జిల్లా ఎస్పీ నితికా పంత్.***

***చట్టాన్ని ఉల్లంఘించే డాక్టర్లు, వైద్య సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరిక.***



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ , లింగ ఎంపిక వంటి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నితికా పంత్ స్పష్టం చేశారు. ఈ మేరకు పి సి పి ఎన్డిటి చట్టం1994 ను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని చట్టాన్ని ఉల్లంఘించే డాక్టర్లు వైద్య సిబ్బందిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని, ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలని హెచ్చరించారు.

గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం లేదా వెల్లడించడంగర్భధారణకు ముందు లేదా తర్వాత లింగ ఎంపిక చేయడం లింగ నిర్ధారణకు సంబంధించిన ప్రకటనలు, ప్రచారం చేయడం రిజిస్ట్రేషన్ లేకుండా అల్ట్రాసౌండ్/స్కానింగ్ కేంద్రాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. వైద్య అవసరాలకు మాత్రమే అనుమతి.

జన్యు లోపాలు , శిశువు ఆరోగ్య పరిస్థితులను గుర్తించేందుకు మాత్రమే స్కానింగ్ చేయవచ్చని, అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ చేయడం లేదా వెల్లడించడం నిషేధమని స్పష్టం చేశారు. చట్టంలోని ముఖ్య సెక్షన్లను వివరించారు ఉల్లంఘించిన ఉల్లంఘించిన వారికి శిక్షలు తప్పవు అన్నారు

మొదటి సారి నేరం చేసినట్లయితే 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష 10 వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని

పునరావృత నేరం చేసినట్లయితే

5 సంవత్సరాల వరకు జైలు శిక్ష 50 వేలు లేదా అంతకంటే ఎక్కువ జరిమానా విధించే అవకాశం ఉంటుందన్నారు.

ఇదే కాకుండా,

సంబంధిత డాక్టర్లు లేదా వైద్య సిబ్బంది ఈ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే, వారి మెడికల్ లైసెన్స్ సస్పెండ్ చేయడం లేదా పూర్తిగా రద్దు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ లేదా లింగ ఎంపికకు సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670581 కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రోయింగ్‌కు బూస్ట్

**– సూర్యలంక, విజయవాడ, విశాఖలో ప్రధాన సెంటర్లు**

**– రాష్ట్రం పర్యాటకంగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం**

**– రాష్ట్ర స్కల్లింగ్, రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. తరుణ్ కాకాని**



**విజయవాడ, ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి :** రాష్ట్రంలో రోయింగ్ క్రీడ అభివృద్ధికి కీలకమైన సమావేశం విజయవాడలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్కల్లింగ్, రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. తరుణ్ కాకాని, రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బాలాజీ మారడపా, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. భారణి కలిసి రాయింగ్ క్రీడను అభివృద్ధి చేయడం గురించి చర్చించారు. ఈ సమీక్షలో, సూర్యలంక, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో మూడు ప్రధాన రోయింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, జంగారెడ్డిగూడెంలో అదనపు కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు జరిగాయి. రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తరపున పడవలు, కోచ్‌లు మరియు సాంకేతిక సహాయం అందిస్తామని బాలాజీ మారడపా హామీ ఇచ్చారు. సమావేశం ముగిశాక, ఆయన ఎస్. భారణిని సన్మానించారు. అనంతరం డా. తరుణ్ కాకాని మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుండి జిల్లా స్థాయి ఎంపికలు ప్రారంభమవుతాయని, ఆ తరువాత ఏప్రిల్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రోయింగ్ క్రీడను జాతీయ స్థాయికి తీసుకెళ్తానని ఈ సమావేశం కీలక ముందడుగు అని ఆయన గుర్తు చేశారు.

# జనసేన సభ్యత్వం.. కార్యకర్త కుటుంబానికి రక్షణ కవచం

**కష్టాల్లో ఉన్న కార్యకర్త ఇంటికి జనసేన 'అభయ హస్తం.**

**జనసైనికుడి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సాయం.**



**తిరుపతి జిల్లా, చంద్రగిరి యర్రవారిపాలెం ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి):** నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలం, రాజువారిపల్లెకు చెందిన జనసేన కార్యకర్త పళని కుమార్ అకాల మరణం ఆ కుటుంబంలో తీరని లోటును మిగిల్చింది. అయితే, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తను జనసేనాని పవన్ కళ్యాణ్ విస్మరించలేదు. ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, పళని కుమార్ కుటుంబానికి జనసేన పార్టీ కొండంత భరోసాను అందించింది. పార్టీ అధినేత ఆదేశాల మేరకు విజయవాడలోని కేంద్ర కార్యాలయంలో బాధితులకు ఆర్థిక సాయాన్ని ప్రకటించి, వారి కన్నీరు తుడిచే ప్రయత్నం చేసింది జనసేన నాయకత్వంఈ క్రమంలోనే జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తళ్లూరి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర్ చేతుల మీదుగా మృతుడి తల్లి రేణుక, తండ్రి శ్రీనివాసులకు 5 లక్షల రూపాయల క్రియాశీలక సభ్యత్వ బీమా చెక్కును అందజేశారు. గతంలో కూడా రామచంద్రాపురం మండలంలో ఒక కార్యకర్త మృతి చెందగా పార్టీ తరపున 5 లక్షల రూపాయల సాయం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తు చేశారు.జనసేన పార్టీలో సభ్యత్వం అనేది కేవలం ఒక గుర్తింపు కార్డు మాత్రమే కాదు, అది ప్రతి కార్యకర్త కుటుంబానికి ఒక రక్షణ కవచమని ఈ సందర్భంగా దేవర మనోహర్ స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని, క్రియాశీలక సభ్యత్వం ద్వారా కార్యకర్తల ప్రాణాలకు విలువ ఇస్తూ పార్టీ తన నిబద్ధతను చాటుకుంటోందని పేర్కొన్నారు. ప్రతి జనసైనికుడు సభ్యత్వం పొంది తమ కుటుంబాలకు ధీమా కల్పించుకోవాలని పిలుపునిస్తూ, పార్టీ ఎల్లవేళలా వెన్నంటి ఉంటుందని భరోసా కల్పించారు.

## అల్లూరులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

**కావలి(అల్లూరు), ఎప్రిల్ 02, వుదయం ప్రతినిధి** :కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి నియోజకవర్గం లోని అల్లూరు మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. గురువారం అల్లూరు పట్టణంలో మారం రెడ్డి వెంకారెడ్డి తల్లి సుబ్బమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే అల్లూరు మండలం తూర్పు గోగులపల్లి గ్రామానికి చెందిన ఆరం ప్రభాకర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే మండలం పురిని గ్రామం తుఫాన్ నగర్‌కు చెందిన టిడిపి కార్యకర్త తిరుమూరు చిన్న రమణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారంవారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవస్థానంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి(బోగోలు), ఏప్రిల్ 02, వుదయం ప్రతినిధి:** నియోజకవర్గం లోని బోగోలు మండలం కొండ బిట్రగుంటలో ఉన్న ప్రసిద్ధి గాంచిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేవస్థానం పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం పరిపాలన భవన్ నిర్మాణానికి సంబంధించి నిర్వహించనున్న భూమి పూజ స్థలాన్ని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి స్వయంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు అనుకూలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



**అమీన్పూర్, ఏప్రిల్ 2(వు దయం)** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పలు హనుమాన్ దేవాలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా నేటితరం యువతకు హనుమంతుడు స్ఫూర్తిదాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో చలివేంద్రం ప్రారంభం

**అమీన్పూర్,ఏప్రిల్ 2(వుదయం)** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట సమీపంలో రామచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, తలారి యాదగిరి, తుమ్మల బాలరెడ్డి, శ్రీనివాస్, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పులిగడ్డ అభివృద్ధికి అంకితమైన ఐదేళ్లు - సర్పంచ్ డా.దాసరి విజయ్ కుమార్



**అవనిగడ్డ ఏప్రిల్02 (వుదయం ప్రతినిధి):** ప్రజల నమ్మకమే పెట్టుబడిగా, అభివృద్ధియే లక్ష్యంగా సాగిన నా ఐదేళ్ల ప్రస్థానం ఎంతో సంతృప్తినిచ్చిందని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా గురువారం పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో ఆయన తన హయాంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను మీడియా ముఖంగా వివరించారు.2021 ఏప్రిల్ 3న పదవీ బాధ్యతలు చేపట్టిన సమయంలో గ్రామంలో పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని విజయ్ గుర్తు చేసుకున్నారు. ప్రధానంగా త్రాగునీటి సమస్య, అధ్వాన్నంగా ఉన్న రోడ్లు, వెలగని వీధి దీపాలపై ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మొదటి బోర్డు మీటింగ్ లోనే వీటి పరిష్కారానికి తీర్మానం చేసినట్లు తెలిపారు. ఏడాది కాలంలోనే ఇంటింటికి కుళాయి సౌకర్యం కల్పించడంతో పాటు, నీటి సరఫరా మెరుగుపరచడానికి 9 వాల్ బిట్లు వేయించామన్నారు. రూ. 2.80 కోట్ల వ్యయంతో మొత్తం 59 సిమెంట్ రోడ్లు నిర్మించామని చెప్పారు. అలాగే గ్రామంలో మూలన పడ్డ వీధి దీపాలను పునరుద్ధరించామని చెప్పారు.కోవిడ్ కష్టకాలంలో అప్పటి ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి హయాంలో తమ గ్రామానికి ఏ సౌకర్యాలు కావాలన్నా కూడా మా గురువు మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నేను అడిగిన వెంటనే కాదనకుండా చేశారని మా గ్రామంలో పార్టీలకు అతీతంగా కోవిడ్ సమయంలో సేవలు చేశానని ఆ సేవలు ప్రజలు మరవలేదని పులిగడ్డ గ్రామంలో ఇప్పటివరకు ఎన్నడూ లేని భారీ మెజారిటీతో నన్ను గెలిపించారని తెలిపారు.. అదేవిధంగా వరదల సమయంలో కూడా నేను నా గ్రామంలో ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండి ప్రజలకు పునరావాస కేంద్రాల ద్వారా నిత్యం పెళ్లికి ఏవిధంగా భోజనాలు పెడతామో ఆవిధంగా చెయ్యడం వలన సక్రమ నిర్వహణ కారణంగా ప్రజల మన్ననలు పొందాయని, అందుకే తనను భారీ మెజారిటీతో గెలిపించారని ఆయన పేర్కొన్నారు. తన గెలుపుకు, ఈ అభివృద్ధికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సహకారం మరువలేనిదని ఒక కార్యకర్తగా ఉన్న నన్ను నా మీద అభిమానంతో నేను ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు పెట్టుకుని పులిగడ్డ పంచాయతీ సీటుకు నువ్వే సరైన వ్యక్తివని.. ఏ అధికారం లేకుండానే ప్రజలకు ఇన్ని సేవలు చేస్తున్న నువ్వు పంచాయతీ ప్రెసిడెంట్ గా గెలిచి మీ గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించమని కోరారు.. మా మాజీ ఎమ్మెల్యే నా మీద పెట్టుకున్న అభిమానానికి కృతజ్ఞతగా మా పులిగడ్డ పంచాయతీని అత్యధిక మెజారిటీతో గెలవడం జరిగింది.. పదవులు ఉన్నా లేకున్నా నేను మా గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.. అదేవిధంగా పాలకవర్గంలో అండగా నిలిచిన వైస్ ప్రెసిడెంట్ మండలి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పంచాయతీ ఈవో బి.అనితలకు ధన్యవాదాలు తెలిపారు.పదవీ కాలం ముగిసినా గ్రామంలో సమస్యల మీద అనునిత్యం పోరాటం చేస్తానని తెలిపారు. నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం, పులిగడ్డ సర్కిల్ వద్ద జిల్లా పరిషత్ నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయామన్న చిన్న వెలితి ఉందని విజయ్ అన్నారు. త్వరలోనే ఈ రెండు పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చిన ఆ దేవుడికి, పులిగడ్డ గ్రామప్రజలకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి రమేష్, పంచాయతీ ఈవో బి అనిత, ఆరోగ్య శాఖ అధికారి పుష్ప దీవెన, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభాకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, మహిళా పోలీస్ నవ్య, జూనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం — చారిత్రాత్మక ఘట్టం

## అమరావతి మన రాజధాని - ఘన సంబరాలు



**విజయవాడ ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి:** అమరావతి మన గౌరవమని, మన స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తుందని, పార్లమెంటులో ఆమోదం పొందడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని, రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశగా మారుతుందని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ గురువారం నాడు రాజ్యసభలో అమరావతి రిఆర్గనైజేషన్ సవరణ బిల్లు ఆమోదం పొందిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, పార్టీ శ్రేణులు మరియు స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. "జై అమరావతి___ జై జై అమరావతి___" అంటూ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. అక్కడి నుంచి వారు ఉరేగింపుగా ఆటోలు, బైకులతో ఎన్టీఆర్ సర్కిల్ కు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా గద్దె దంపతులు మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంట్‌లోని లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందడం చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను గౌరవిస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి బిల్లు ఆమోదం ప్రజాస్వామ్యానికి గొప్ప ఉదాహరణగా నిలిచిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చి బిల్లుకు మద్దతు పొందడం కూటమి నాయకత్వ విజయమని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కేంద్ర ప్రభుత్వం చూపిన నిబద్ధత అభినందనీయం అన్నారు.అమరావతికి ఇకపై ఎటువంటి చట్టపరమైన అడ్డంకులు ఉండబోవని, ఈ బిల్లు ద్వారా అభివృద్ధికి స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధమైందని గద్దె దంపతులు తెలిపారు. అమరావతి ఇప్పుడు నిజంగా ఊపిరి పీల్చుకుందని, అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక బిల్లు ఆమోదం మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ గౌరవం గెలిచిన రోజు అని వారు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం కోసం కూటమి ఎంపీలు చిత్తశుద్ధితో చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమములో అబ్దుల్ కరీమ్, మేదరమెట్ల నారాయణ, మాదల రాజ్యలక్ష్మి, సాయిన బుజ్జి, వీరమాచినేని రంగారావు, బెజవాడ నజీర్, ఎం.వీరారెడ్డి, గోగుల ఏసుబాబు, షేక్ మస్తాన్, షేక్ బాజి, బాలు, కోడె సాంబశివరావు, అనేక మంది కార్యకర్తలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# చందిప్ప గ్రామసభలో అభివృద్ధి పనులపై సమీక్ష

**డ్రైనేజీ పూర్తి దశలో.. సీసీ కెమెరాలు, రోడ్ల అభివృద్ధి కొనసాగుతోంది: ఎమ్మార్వో**



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 02 వుదయం ప్రతినిధి:** శంకర్‌పల్లి మండలం చందిప్ప గ్రామంలో గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామ సభకు శంకర్‌పల్లి ఎమ్మార్వో ముఖ్య అతిథిగా హాజరై గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ సమస్యలపై చర్చించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చ జరిగింది. ప్రజలు తమ అభిప్రాయాలను అధికారులకు తెలియజేయగా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ చందిప్ప గ్రామంలో డ్రైనేజీ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే డ్రైనేజీ పనులు సగం వరకు పూర్తయ్యాయని, మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తి చేసి గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ పనులు పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గి గ్రామ పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టిన పనులను దశలవారీగా పూర్తిచేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో పనులు మరింత వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.అలాగే గ్రామంలో భద్రతను పెంచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మార్వో తెలిపారు. ముఖ్య రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామంలో అనవసర సంఘటనలు జరగకుండా నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా రోడ్లను లేపించడం, రోడ్డు మరమ్మత్తులు చేయడం వంటి పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. మురికి కాలువలు, మోరల్ క్లీన్ కార్యక్రమం ద్వారా గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. వీధుల్లో క్రమం తప్పకుండా ఊడ్చడం, చెత్త తొలగింపు వంటి పనులు జరుగుతున్నాయని గ్రామసభలో వివరించారు.గ్రామసభలో అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలో చేపట్టాల్సిన పెద్ద పనులు ఎక్కువగా లేవని, ఉన్న పనులన్నీ త్వరగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చందిప్ప గ్రామం ప్రస్తుతం సస్యశ్యామలంగా, పరిశుభ్రంగా ఉందని గ్రామ పెద్దలు కూడా అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలు అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు. గ్రామసభలో ప్రజల సమస్యలను నమోదు చేసి పరిష్కారం దిశగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. ఈ గ్రామసభ కార్యక్రమం గ్రామాభివృద్ధికి మరింత దోహదపడుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు..



**రామచంద్రాపురం,ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలో భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీనివాస్ నగర్ కాలనీలోని మందుముల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ హాజరై, భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఓల్డ్ రామచంద్రాపురంలోని హనుమాన్ దేవాలయంలో జరిగిన జన్మదినోత్సవ వేడుకలు మరియు అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.శ్రీనివాస్ నగర్ కాలనీలో వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కూడా పాల్గొని, భక్తుల అభినందనలు అందుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# మున్సిపల్ వార్డు సభలో సంక్షేమ పథకాలపై స్పష్టత

**3,500 ఇళ్లు ఇప్పటికే మంజూరు___ మరో 3,500కు గ్రీన్ సిగ్నల్**

**చేవెళ్లలో 'ప్రగతి ప్రణాళిక 99 రోజుల' వార్డ్ సభ కార్యక్రమం**

**ఎమ్మెల్యే కాలే యాదయ్య – మున్సిపల్ చైర్‌పర్సన్ దేవరి సమత వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి:** చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన "ప్రగతి ప్రణాళిక 99 రోజుల" కార్యక్రమం సందర్భంగా జరిగిన మున్సిపల్ వార్డు సభలో ఎమ్మెల్యే కాలే యాదయ్య మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవరి సమత వెంకట్ రెడ్డి,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజాపాలన కార్యక్రమాలతో గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా మారుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని వివరించారు.మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి, రెండో విడతలో మరో 3,500 మందికి ఇళ్లు అందించనున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవరి సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. వార్డ్ సభ అనంతరం హై స్కూల్ బాలికలకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ మరియు మెటీరియల్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం మున్సిపల్ కౌన్సిలర్లు,శైలజ ఆగ్గిరెడ్డి, మద్దెల శ్రీనివాస్,మాజీ వార్డ్ మెంబర్ టేకులపల్లి శ్రీనివాస్ హై స్కూల్ ఉపాధ్యాయులు మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



**రామచంద్రపురం,ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి:** : హనుమాన్ జయంతి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఓల్డ్ రామచంద్రాపురంలోని హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. ముందుగా హనుమాన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం భక్తులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. యువత హనుమాన్ స్వామి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ కృష్ణ కాంత్, సంపత్, జానీ, రామ్ శంకర్, రవి తేజ, నవీన్ గౌడ్, నాగరాజు గౌడ్, మహేష్ తదితరులు పాలొనారు. స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పెద సంఖలో హాజరై ర్యాలీకి విజయవంతం చేశారు

# ఎమ్మెల్యే మట్టా ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



**సత్తుపల్లి మార్చి 2 (వుదయం ప్రతినిధి ):**

సత్తుపల్లి మున్సిపాలిటీలో ని 10,11 వార్డుల్లో ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి పాలన" 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10,11 వార్డుల్లో ప్రభుత్వ అధికారులతో కలిసి "వార్డు సభ" కార్యక్రమంలో పాల్గొని వార్డుల్లో పనిచేసిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి స్వయంగా ప్రజల నుంచి సమస్యలు తెలుసుకొని సత్వరమే పరిష్కరిస్తారని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు పెద్ద పీట వేసిందని , మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, సన్న బియ్యం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వృధాప్య వికలాంగులు ఒంటరి మహిళ తదితర చేయుత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వెంగళరావు నగర్ 10,11 వార్డుల్లో ఉన్న ఇంటి, పంపు పన్ను లు సింగరేణి సంస్థ ద్వారా చెల్లించాలని సింగరేణి అధికారులకు చరవాణి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి ఎఫ్ఏసి తాసిల్దార్ లక్ష్మి ఏడి ఈ ప్రసాద్ ఏ ఈ శరత్ కుమార్ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్ లు దేవ జ్యోతి మీర్జా జాన్ మొహమ్మద్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు దొడ్డకుల గోపాలరావు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే 'పీడీ' యాక్ట్!




**నిందితులకు జైలు శిక్ష తప్పదు: ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ హెచ్చరిక**

**ఘట్టుప్పల, ఏప్రిల్ 02 (వుదయం):**

పేదల కడుపు కొట్టి రేషన్ బియ్యంతో దందా చేయాలనుకుంటే కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. గురువారం ఘట్టుప్పల పోలీసులు పట్టుకున్న అనుమానిత పీడీఎస్ (ప్రజా పంపిణీ వ్యవస్థ) బియ్యాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమార్కులపై నిప్పులు చెరిగారు.

అలవాటుగా మార్చుకుంటే అంతే సంగతి..కొందరు వ్యక్తులు రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు అమ్ముకుంటూ అక్రమ సంపాదనను అలవాటుగా మార్చుకున్నారని రఘునందన్ ఆక్షేపించారు. ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని దారి మళ్లిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

కీలక అంశాలు:

పీడీ యాక్ట్ నమోదు: రేషన్ బియ్యం దందా కేసుల్లో రెండు, మూడు సార్లు పట్టుబడిన వారిపై అత్యంత కఠినమైన పీడీ యాక్ట్ (PD Act) కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కటకటాల్లోకే: అక్రమ రవాణాకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలేది లేదని, వారిని జైలుకు పంపడం ఖాయమని తేల్చి చెప్పారు.నిఘా పటిష్టం: నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామని, అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా రఘునందన్ పేర్కొన్నారు.

# వడ్డీ వ్యాపారి జనగం రామారావు పై చర్యలు తీసుకోవాలి



**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న**

**గంగారం (ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి ):**

గంగారం మండలంలోని దుబ్బ గూడం గ్రామానికి చెందిన వ్యవసాయ ఎరువుల, వడ్డీ వ్యాపారి జనగాం రామారావు పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న కోరారు. మారుమూల ఏజెన్సీ గిరిజన గుడాలలో ఆదివాసి ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దుబ్బ గూడం పరిసర గ్రామాల్లో ఆదివాసి రైతులు వ్యవసాయ నిమిత్తం తనని ఆశ్రయిస్తే అదిక వడ్డీల లతో గిరిజన ఆదివాసీ రైతులను మోసం చేయడం సరైంది కాదని ఆరోపించారు. ఎరువుల షాపు ఏర్పాటు చేసుకుని బిల్ రసీదు లేకుండా అధిక ధరలకు ఎరువులను రైతులకు ఇచ్చేవాడని తెలిపారు. రైతుల ధాన్యాన్ని అప్పు కింద తన ఇష్టమైన ధర కు కొనుగోలు చేసి రైతులను ధగ చేయడం సరైంది కాదని తెలిపారు. ఇతని పై క్రిమినల్ కేసు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేయాలనీ కోరుతున్నాం. ఆదివాసీ ప్రజలపై మోపిన అధిక వడ్డీని రద్దు చేయాలనీ పుల్లన్న డిమాండ్ చేశారు.

# గ్రంథాలయ పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు

**గ్రంథాలయాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న చైర్మన్ పసుపులేటి వీరబాబు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి):**

జిల్లా గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో గ్రామపంచాయతీ నందు నూతన గ్రంథాలయం పబ్లిక్ రీడింగ్ రూమ్ఏర్పాటు చేయడం జరిగింది. గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అత్యంత చొరవ తీసుకొని పబ్లిక్ రీడింగ్ రూమ్ మంజూరు చేసారు.గ్రంథాలయులు,దేవాలయాలని ఉపయోగించుకోవడం వల్ల మనిషి సమాజంలో ఒక మంచి ఆలోచనపరుడుగా మారడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తు పునాదులు వేసుకోవడానికి మార్గాలు సమాజంలో ఒక మనిషి మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలంటే గ్రంథాలయాలు అందులో ఉండే పుస్తకాలు పాత్ర అతి ముఖ్యమైనది అని పసుపులేటి వీరబాబు అన్నారు .అత్యంత చొరవ తీసుకొని గ్రంథాలయ ఏర్పాట్లు చేశారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటుకు గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి సహాయ సహకారాలను అందించారని అన్నారు. సర్వారంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉంది అని సర్పంచ్ సునీత సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రంథాల ఏర్పాటు చేయడంతో పని పూర్తి కాలేదని పౌరులు గ్రామ ప్రజలు దాన్ని వినియోగించుకున్నప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పుస్తకాలు అందించి సమాజ అభివృద్ధి పాటుపడాలని వీరబాబు సూచించారు టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధిలో వీరబాబు చేయుచున్న అభివృద్ధి రాష్ట్రంలోని మంచి పేరు పొందిందని గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వారం సర్పంచ్ సునీత, సహకార సొసైటీ మాజీ చైర్మన్ మంద వీర హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# త్రిపుర గవర్నర్‌కు ఘన స్వాగతం



**నల్గొండ, (ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి ):**

త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి గురువారం నల్గొండ జిల్లా కేంద్రానికి విచ్చేశారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం ఆయన జిల్లా కేంద్రానికి రాగా, రోడ్లు మరియు భవనాల అతిథి గృహం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం తెలిపారు.గవర్నర్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టగా, అధికారులు అన్ని ఏర్పాట్లను సమన్వయంతో నిర్వహించారు.

# సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేర్చాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ



**సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్**

**ఖమ్మం, వుదయం బ్యూరో ఏప్రిల్- 2:**

సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బచ్చు విజయ్ కుమార్, నూతి సత్యనారాయణ గౌడ్ డి.సి.సి. అధ్యక్షులు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అమరగాని వెంకన్న, వడ్డెబోయిన నరసింహ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, ఉడుగు శ్రీనివాస గౌడ్, డాక్టర్ శ్రీనివాస గౌడ్, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, కోడి లింగయ్య, పగడాల నాగరాజు, షేక్ షకినా, అంబాల వెంకటేశ్వర రావు, తోడేటి దుర్గాప్రసాద్, పెరుగు వెంకటరమణ యాదవ్, జక్కుల వెంకటరమణ, బెల్లం కొండ శరత్, బండి నాగేశ్వరరావు, పెల్లూరి విజయ్ కుమార్, రమణ కుమార్, రవి కుమార్, కొప్పెల్లి శ్రీనివాస్, సమ్మయ్య, బడపట్ల సుదర్శన్, యాదాల నాగేశ్వరరావు, జ్యోత్స్న నాయక్, బత్తిని రాజు, మురళీ కృష్ణ, గంగరాజు, రామకృష్ణ, మాధవి, సతీష్, ముత్యాల రావు, వీరయ్య, మొగలయ్య, చందర్ రావు, రామకృష్ణ, బిసి కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే పట్టణ ప్రగతి




**చండూరులో విజయవంతంగా వార్డు సభలు**

**చేనేత కార్మికులకు రూ. 98 లక్షల రుణమాఫీ చెక్కుల పంపిణీ**

**సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఆర్డీవో, చైర్మన్**

**చండూరు,ఏప్రిల్ 02 (వుదయం):**

ప్రజల ముంగిటకే పాలనను అందిస్తూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా గురువారం చండూరు మున్సిపాలిటీలో వార్డు సభలు సందడిగా సాగాయి. స్థానిక శీలా అనసూయ శంకర్ రావు గార్డెన్స్ మరియు అంగడిపేట వార్డు కార్యాలయాల వద్ద నిర్వహించిన ఈ సభలకు ప్రజలు భారీగా తరలివచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల వినతులను స్వీకరించి, అభివృద్ధి పనులపై చర్చించారు.

**లింగ సమానత్వం.. ఇంటి నుంచే మొదలవ్వాలి: ఆర్డీవో**

సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ.. సమాజంలో లింగ సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ) పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల్లో చిన్నప్పటి నుంచే ఈ భావనను పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రజా పాలనలో ప్రజలు భాగస్వాములై వార్డుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

స్వచ్ఛ చండూరుగా తీర్చిదిద్దుతాం: మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న పందుల బెడదను కట్టుదిట్టంగా నివారిస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీలు, రోడ్లు, వీధి దీపాల వంటి మౌలిక వసతుల కల్పనలో రాజీ పడబోమని, చండూరును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కమిషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

**చేనేతలకు ఊరట.. రూ. 98 లక్షల రుణమాఫీ**

ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని 120 మంది చేనేత కార్మికులకు సంబంధించి రూ. 98 లక్షల రుణమాఫీకి సంబంధించిన నమూనా చెక్కును ఏడీలు ద్వారక, గోపాల్ అందజేశారు. ఇది కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**శాంతి భద్రతలు.. పర్యావరణ పరిరక్షణ**

పోలీస్ శాఖ: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మైనర్లు వాహనాలు నడపరాదని సీఐ ఆదిరెడ్డి హెచ్చరించారు.

అటవీ శాఖ: పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని అధికారులు సూచించారు.

సాంఘిక సంక్షేమం: ప్రభుత్వ హాస్టళ్లలో కల్పిస్తున్న వసతులను తల్లిదండ్రులు వినియోగించుకుని పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అధికారులు కోరారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి, భుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ, కలిమికొండ పారిజాత, కటకం రమేష్, ఐ/సీ మేనేజర్ అరుణ, వార్డు అధికారులు సాయిరాం, శ్రీరాములు, అరవింద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




**సత్తుపల్లి ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మరియు మునిసిపల్ చైర్పర్సన్ రిహానా కమల్ భాష మరియు కమిషనర్ నరసింహ సూచనల మేరకు ఏడవ వార్డు రాజీవ్ నగర్ లో వార్డు సభ జరిగినది. ఈ సభకు కౌన్సిలర్ నసీమా షరీఫ్ అధ్యక్షతన లో మున్సిపల్ టిపిఓ శ్రీనివాస్ మరియు వార్డ్ ఇంచార్జ్ అమ్మాజీ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ నసీమా షరీఫ్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను తెలియజేసినారు. వార్డ్ సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి వివరణ ఇవ్వటం జరిగినది.

ఈ సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామారావు, సారథి, హమీద్ , గుంట్రు సూర్య, నజీర్, అబ్దుల్లా, సురేష్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు చేదోడుగా 'ఉచిత బస్సు' సౌకర్యం




**శ్రమశక్తికి వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం**

**ప్రతిరోజూ 35 లక్షల మంది మహిళలకు లబ్ధి**

**ఉచిత ప్రయాణంతో మహిళలకు రూ. 10,000 కోట్ల ఆదా**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్02 (వుదయం ప్రతినిధి)**

మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో తోడ్పడుతుందని ఈ పథకం పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీ 6 గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో గురువారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో '99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా గొప్ప అడుగు అను నిత్యం కష్టపడే శ్రమశక్తికి ఇది వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన కొనియాడారు.ఈ సౌకర్యం వల్ల మహిళలు తమ పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ఛార్జీల భారం తగ్గి ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కూడా ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని నిత్యం విధులకు వెళ్లే వారికి ఇది పెద్ద ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు.ప్రతి రోజూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు. ర్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్,ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్,వంగ వెంకట్, డిపో మేనేజర్ రాజ్య లక్ష్మి, డిప్యూటీ సూపరింటెండెం

# తొండల గోపవరంలో ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**మధిర ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి:**



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు తొండల గోపవరం గ్రామపంచాయతీ నందు 99 రోజుల ప్రజా పరిపానలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ పరిపాలన అధికారి శ్రీనివాసరావు గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ కన్నం సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ప్రత్యేక అధికారిగా శ్రీనివాస్ మరియు స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో గత ప్రభుత్వంలో అమలు కానీ ఎన్నో హామీలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలందరికీ అందుతున్నాయని అందుకు ఉదాహరణగా రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 6 కేజీలు ప్రతి వ్యక్తికి సన్నబియ్యం నూతన రేషన్ కార్డులు మంజూరు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం మహిళలకు డ్వాక్రా రుణాలు వడ్డీ తిరిగి చెల్లింపులు ఆర్టీసీలో మహిళకు ఉచిత ప్రయాణం ఇవన్నీ అర్హులందరకు అందుతున్నాయనిగత ప్రభుత్వం చేసిన అప్పులభారం రాష్ట్రం మీద 7 లక్షల కోట్లు ఉన్నప్పటికీ ఆర్థిక మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క నూతన సంపదను సృష్టించి పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తూ ఉన్నారని ఏదైతే పాదయాత్రలో తమ గోడును వెల్లబోసుకున్న పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఇచ్చిన హామీలను అమలుపరచి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద మధ్యతరగతి పార్టీ అని మరోసారి నిరూపించుకునేలా దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ మహిళా మణులను సాధికారత వైపు నడిపిస్తున్న భట్టి విక్రమార్కకి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ పంచాయితీకి కావలసిన అభివృద్ధి నిధులను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధించి పంచాయతీ సర్పంచ్ కు గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకునేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ కన్నం సాహెబ్ మాట్లాడుతూ భట్టి విక్రమార్క సహకారంతో అన్ని సంక్షేమ పథకాలను పంచాయతీ ప్రజలకు చేరవేయడంతో పాటు వారి సహకారంతో పంచాయతీని సమూలంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో అలాగే సంక్షేమ పథకాలు పొందిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక కరెంట్ బిల్లు భారం దొడ్డు బియ్యం తినే భారం రైతులకు రుణ భారాలు తగ్గి సంతోషంగా ఉన్నామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి,చేబ్రోలు కృష్ణ వాసిరెడ్డి రవికుమార్,నల్లమలబాబురావు,సూర్యదేవర వెంకటేశ్వరరావు వార్డు మెంబర్లు బొబ్బిళ్ళ వీర వెంకయ్య,మేడేపల్లి భవాని ఉప సర్పంచ్ సుంకర రామారావు,షేక్ బికార్ సాహెబ్ కాశీబోయిన అరుణ,ఐలపోగు కృపావరం వివో అధ్యక్షురాలు ఎల్ ఉష వాసిరెడ్డి విజయ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బహుజన రాజ్య స్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్



**మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్**

**- 316వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం జిల్లా ప్రతినిధి :**

అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాడి, భూస్వామ్య పీడనను అంతం చేసిన గొప్ప వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) యాదాద్రి జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్ కొనియాడారు. పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు వినమ్రంగా శతకోటి వందనాలు సమర్పిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. సబ్బండ బహుజన కులాలను ఐక్యం చేసి, మొఘలాయిల ఫ్యూడల్ పెత్తందారీ వ్యవస్థలను గడగడలాడించిన మహనీయుడు పాపన్న గౌడ్ అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ తో సమానమైన పరాక్రమం కలిగిన బహుజన చక్రవర్తిగా ఆయన చరిత్ర లో నిలిచిపోయారని గుర్తుచేశారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని, సామాజిక న్యాయాన్ని అందించిన ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడల వీరస్వామి గౌడ్,

నాయకులు పగిడిపల్లి సతీష్ గౌడ్, మొరిగడి అశోక్, సారాజిపేట గౌడ సంఘం నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల తీరును పరిశీలన...

**– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు బుధవారం రాత్రి 11 గంటలకు క్షేత్ర స్థాయిలో కొండగట్టులో కొనసాగుతున్న హనుమాన్ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో కలిసి సందర్శించి భక్తులకు కల్పించిన సౌకర్యాలను ఉత్సవాలు జరుగుతున్న తీరును దీక్షపరుల మాల విరమణ తీరును కోనేరు పరిసరాలను ఆలయ పరిసరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా ఆలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో వీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని అందుకు అనుగుణంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు అదేవిధంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్న దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సిబ్బంది తమకు కేటాయించిన స్థానాల్లో తమ విధులు నిర్వహించాలని పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు మాల విరమణ క్యూ లైన్లు కేశఖండన లైన్లు భక్తులకు తాగునీరు మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు వైద్య శిబిరాలు 24లె7 సిద్ధంగా ఉండాలని అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు బుధవారం రాత్రి సుమారు నాలుగు గంటల పాటు ఆలయ పరిసరాల్లో జయంతి జరుగుతున్న తీరును భక్తులకు కల్పించిన సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో దగ్గరుండి పరిశీలించారు ఈ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా తగిన అన్ని రకాల కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలాని అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు



హనుమాన్ జయంతి ఉత్సవాలకు హాజరవుతున్న భక్తులు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్ల పట్ల కల్పించిన సదుపాయాల పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ ఆలయ ఈవో అంజనా రెడ్డి జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ డిపిఓ మదన్మోహన్ డిపిఆర్ఓ నరేష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో 9 ఎల్పీజీ సిలిండర్లు సీజ్, 7 మందిపై కేసులు

అయిజ ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఆహార భద్రత, గ్యాస్ వినియోగంపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. డీఎస్ఓ స్వామి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో మొత్తం 9 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 7 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి దాడులు కొనసాగుతాయని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## ధరూర్‌లో చలివేంద్రము ప్రారంభం



గద్వాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో చలివేంద్రము ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ డి.ఆర్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రమును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బుధవారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.వై. రామన్న, మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి...

**– నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు...**



మెట్ పల్లి ఏప్రిల్ 01 (వుదయం విలేఖరి) నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు కోరారు బుధవారం పట్టణంలోని శ్రీ దుర్గ మెస్ వద్ద కొండగట్టు పాదయాత్రకు వెళుతున్న హనుమాన్ దీక్ష భక్తులకు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ఆంజనేయ స్వామి దీక్ష భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు గత పాతిక సంవత్సరాలుగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలను ఆదుకున్నామని వివరించారు ప్రజలు ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు మున్సిపల్ కౌన్సిలర్ బొడ్ల ఆనంద్ మర్రి నర్సయ్య కొయ్యల లక్ష్మణ్ ధర్మేందర్ దోమకొండ రమేష్ గన్నారపు వేణు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప



అలంపూర్ ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): నిన్న ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త ఉదయ్ కుమార్, గోపాలపై జరిగిన దాడిని అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, ఐజ కాంగ్రెస్ కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. ఐజా మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గోపాల్, కొడుకు ఉదయ్ మీద హత్యాయత్నం చేసి తీవ్రంగా రాడ్లతో తల పగలగొట్టడం జరిగింది. వారు గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని బుధవారంరోజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వారిని మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, కాంగ్రెస్ కౌన్సిలర్లు గాయపడిన వారిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ దాడికి కారకులైన గ్రామానికి చెందిన సత్య రెడ్డి గొడవకు ప్రేరేపించి నందువలె అన్నదమ్ముల మధ్య ఉన్న పంచాయతీని పెద్దగా చేసి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గోపాల్, కొడుకు ఉదయ్ లను రాళ్లతో కొట్టి తీవ్రంగా గాయపరచడం జరిగింది. గాయపడిన వారు ముందస్తు సమాచారం పోలీసు వాళ్లకు ఇచ్చిన పట్టించుకొని సి ఐ, ఎస్ ఐ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి, మైనర్ బాబు మహబూబ్ బాషా, చిన్నికృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రవీంద్ర, సూర్యచంద్ర, నాయకులు మాల మల్లికార్జున్, కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీరెల్లిలో మొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

గద్వాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం గద్వాల నియోజకవర్గంలో వేగంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా గద్వాల మండలం బీరెల్లి గ్రామంలో నిర్మించిన మొదటి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులకు కానుకలు అందజేసి అభినందించారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యేను శాలువా కప్పి సత్కరించారు గ్రామానికి చెందిన కళ్యాణి, తెలుగు పల్లవి తెలుగు శ్రీదేవి లకు ఈ ఇళ్లు మంజూరు కాగా వారు నిర్మాణం పూర్తి చేసి నూతన గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం లభిస్తోందన్నారు. గద్వాల నియోజకవర్గంలో తొలి విడతలో 3,500 ఇళు మంజూరై, ప్రస్తుతం 1,500 పైగా ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి దశల వారీగా రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కాకుండా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. రెండో విడతలో అర్హులైన వారికి కూడా ఇళ్లు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌తో జీవితాలు ఛిద్రమవుతాయి

**– అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాస రావు**




అలంపూర్ ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో అయిజ మండలంలో క్రికెట్ బెట్టింగ్‌లకు ఎవరైనా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాస రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస రావు మాట్లాడుతూ యువతను, వారి తల్లిదండ్రులను, ఉద్దేశించి ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో బెట్టింగ్ కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని, బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా గేమింగ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో యువత బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులవుతున్నారని, శ్రమించకుండా వచ్చే డబ్బు శాశ్వతం కాదని, అది భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ల వినియోగం, వారు ఉపయోగిస్తున్న యాప్‌లు, వారి పరిచయాలు వంటి అంశాలను గమనించాలని సూచించారు. క్రికెట్ ఒక వినోదం మాత్రమేనని, దాన్ని జూదంగా మార్చి కుటుంబాలను ప్రమాదంలోకి నెట్టవద్దని అన్నారు. ఒక తప్పుడు నిర్ణయం యువత భవిష్యత్తును, తల్లిదండ్రుల ఆశలను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై శ్రీనివాస రావు పేర్కొన్నారు.

## వృద్ధుల సంక్షేమ పథకాల అమలు తనిఖీ...

**– రాష్ట్ర సంచాలకులు శైలజ**



జగిత్యాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో వృద్ధుల సంక్షేమ పథకాల అమలను తనిఖీ చేసిన రాష్ట్ర సంచారకులు శైలజ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ ల సాధికారిక శాఖ సంచాలకులు డైరెక్టర్ శైలజ బుధవారం జగిత్యాల జిల్లాలో పర్యటించారు జిల్లాలో అమనవుతున్న వయోవృద్ధుల సంక్షేమ పథకాలు ఆశ్రమాల నిర్వహణ ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఇట్టి పర్యటనలు భాగంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి వయోవృద్ధుల పోషణ పర్యవేక్షణ బిల్లు 2026 కు సంబంధించిన అభినందన సభలో పాల్గొన్నారు జిల్లాలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రయాణంలో డైరెక్టర్ సందర్శించారు ప్రభుత్వం కల్పిస్తున్న ఎట్టి సదుపాయాన్ని వృద్ధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు వృద్ధాశ్రమం తనికి జగిత్యాలలోని తారాక రామా నగర్ లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని ఆమె క్షేమంగా తనిఖీ చేశారు ఆశ్రమ ప్రహరీ కూడా నిర్మాణంతో పాటు పెండింగ్లో ఉన్న ఇతర పనులను త్వరగా తిను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు వృద్ధాశ్రమంలో మరింత మెరుగైన వసతులు కల్పన కోసం అవసరమైన అదరపు నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా శైలజ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్ పంచాయతీరాజ్ సహాయకులు చంద్రమోహన్ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ కొండయ్య ఇండియన్ హెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణ స్థాయి భీష్మ క్రికెట్ ట్రోఫీ 2026 సీజన్ 2 కరపత్ర ఆవిష్కరణ...

**– ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా గంగపుత్ర సంఘం ఆద్వర్యంలో ఉత్తర తెలంగాణ స్థాయి భీష్మ క్రికెట్ ట్రోఫీ 2026 సీజన్ 2 ఆహ్వాన పత్రికను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు అందజేసిన గంగపుత్ర సంఘం సభ్యులు గంగపుత్ర సంఘ సోదరుల సోదర భావం స్నేహ భావం పెంపొందడానికి ఐక్యత చాటడానికి జగిత్యాల జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు క్రీడలు మానసిక ఉల్లాసం స్నేహభావాన్ని పెంపొందిస్తాయని యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఏకాగ్రత మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని నేటి యువత చిన్న చిన్న విషయాలకే మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య లాంటిది చేసుకుంటున్నారని క్రీడలలో పాల్గొని గెలుపు ఓటమిలో పాలుపంచుకోవడం వల్ల వారి ఆలోచన విధానం మారుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు జుంబర్తి రాజ్ కుమార్ ఆరుముల్ల పవన్ బట్టు రాకేష్ సముద్రాల తిరుపతి కల్లెడ నరసింహ రాజు ఆరు మూల వంశీ తోకల సుధాకర్ ఆరు మూల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ను యువత సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ టి. రామలింగేశ్వర గౌడ్**

గద్వాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం మూడవ దశ ప్రారంభమైందని, అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి. రామలింగేశ్వర గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం వారు అమలు చేస్తున్న ఈ పథకం యువతకు పెద్ద కంపెనీల్లో పని చేసే అవకాశం కల్పించి, వారి నైపుణ్యాలను పెంచి, భవిష్యత్‌లో మంచి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఈ పథకం కింద ఎంపికైన వారికి 6 నుండి 9 నెలల పాటు ఇంటర్న్ షిప్ అవకాశం ఉంటుందని తెలిపారు. నెలకు రూ.9,000 స్టైపెండ్‌తో పాటు ఒకేసారి రూ.6,000 గ్రాంట్ అందించబడుతుందని తెలిపారు. అలాగే బీమా సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు,10వ తరగతి, ఇంటర్,ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ/పీజీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ఈ పథకానికి అర్హులని తెలిపారు.కుటుంబ వార్షిక ఆదాయం రూ.12 లక్షల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని, ఆధార్, మొబైల్, ఈమెయిల్ ద్వారా ధృవీకరణ పూర్తి చేసి, తమ అర్హతలకు అనుగుణంగా గరిష్టంగా మూడు ఇంటర్న్ షిప్ అవకాశాలను ఎంపిక చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్: 1800116090 లేదా జిల్లా పరిశ్రమల కేంద్రం, జోగులాంబ గద్వాల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్..



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు బిపి షుగర్ తో పాటు టిబి ఊపిరితిత్తుల ఎక్స్రే నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షించి హెల్త్ క్యాంప్ పనితీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు ఈకార్యక్రమంలో ఎమ్మె హెచ్చి డాక్టర్ రమ్య సూపరిండెంట్ శ్రీను పిపిఎం హరీష్ ఎస్టిఎస్ ఇమ్రాన్ ఏఎన్ఎం విజయలక్ష్మి ఆశాలు అన్నపూర్ణ కావేరి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజాసేవ సంక్షేమం కోసమే టిఆర్ఎస్ కృషి...

**– ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...**

**– ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణం మండలానికి 93 మంది లబ్ధిదారులకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 26 లక్షల 38 వేల రూపాయల విలువ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా ముఖ్యమంత్రి సహాయ నిధి సమర్థవంతంగా అమలు చేశారని తెలిపారు ప్రతి కుటుంబ సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చాయన్నారు పది సంవత్సరాల వైభవాన్ని గుర్తు చేసుకుంటూ అదే అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వేధ భవన్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





కరీంనగర్ ఏప్రిల్ 2(వుద యం ప్రతినిధి) : నగరంలోని వేదభవన్ లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని 9 వ డివిజన్ కోతిరాంపూర్ బైపాస్ లో గల వేదభవనంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం రోజున వికాస తరంగిణి, ఆధ్యాత్మిక భక్తుల ఆద్వర్యంలో వేదభవన్ భగవత్ రామానుజాచార్యులకు వేద మంత్రోచ్చరణలతో అభిషేక పారాయణ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదభవన్ లో శ్రీ సీతారాములకు, భగవత్ రామానుజాచార్యులకు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్ కు వేద పండితులు మంత్రోచ్చరణలతో శాలువాతో సత్కరించి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ వేదభవన్‌లో హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆంజనేయ స్వామి భక్తికి, శక్తికి ధైర్యానికి నిదర్శనం. లోక కల్యాణం కోసం, కరీంనగర్ నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ సీతారాములను హనుమంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా వేదభవన్ కు ఎలాంటి వసతి సౌకర్యాలు ఉన్న వాటిని తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. వేదభవన్ భక్తులు కోరక మేరకు భగవత్ రామానుజాచార్యుల విగ్రహ ఏర్పాటు కృషి చేస్తామని తెలిపారు. ప్రధాన రహదారి నుండి వేదభవన్ వరకు నగరపాలక సంస్థ ద్వారా త్వరలో సీసీ నిర్మాణం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసుకి ప్రశాంతతను ఇస్తాయి. వేదభవనం లాంటి పవిత్ర స్థలాల్లో ఇలాంటి పారాయణాలు నిర్వహించడం మన సంస్కృతిని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అద్యక్షులు గౌతంరావు, వేదభవన్ భక్తులు, వేద పండితులు, అర్చక విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి

**ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం...**
**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయోవృద్దులు వికలాంగులు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ సెంటర్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయోవృద్దులు వికలాంగులు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని రైతులు తమ పంటను సంబంధిత కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర వద్ద అమ్ముకోవాలని కోరారు రైతులు పండించిన మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం తగిన మద్దతు ధర 2400 రూపాయలు కల్పిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మధ్యవర్తులు లేకుండా నేరుగా తమ పంటను విక్రయించాలని సూచించారు ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు రైతుల సంక్షేమం మా ప్రాధాన్యత అని తెలిపారు అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతుల సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రైతులకు లాభదాయకమైన విధానాలను అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో గురువారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకున్నామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు తూకం నిల్వ చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించి రైతులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు రైతులు తమ పంటను శుభ్రంగా తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు మార్క్‌ఫెడ్ అధికారులు తహసీల్దార్ స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# జై హనుమాన్

**ప్లాస్టిక్ వద్దు ఆరోగ్యమే ముద్దు...**
**ఆరోగ్యమే మహా భాగ్యం అనూ మహత్తరమైన నినాదం తో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవం...**



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కథలాపూర్ మండలం సిరికొండ హనుమాన్ వాడ హనుమాన్ మందిరంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల పట్టణ విజయ ఆసుపత్రి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రేగొండ రాజేష్ హాస్పిటల్ ప్లాస్టిక్ వద్దు ఆరోగ్యమే ముద్దు ఆరోగ్యమే మహాభాగ్యం అని మాత్రమే నినాదంతో 350 స్టీల్ ప్లేట్లు బహుకరించారుఈ సందర్భంగా డాక్టర్ రేగొండ రాజేష్ అందుబాటులో లేనందున హాస్పిటల్ లోని సీనియర్ కాంపౌండర్ సిరికొండ వాసి చిట్కూరి మహేష్ చేతుల మీదుగా అందజేశారు ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైన డాక్టర్ రేగొండ రాజేశ్ కుటుంబ సభ్యులకు సిరికొండ హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

# సకాలంలో స్పందించిన పోలీసులు

**ఎల్.ఎమ్.డి వద్ద వివాహిత ఆత్మహత్యాయత్నం భగ్నం**

కరీంనగర్ ఏప్రిల్ 2(వుదయం ప్రతినిధి)

కరీంనగర్ ఎల్.ఎమ్.డి డ్యామ్ పరిసరాల్లో ఆత్మహత్యకు ప్రయత్నించిన ఓ వివాహితను లేక్ అవుట్ పోస్ట్ పోలీసులు సకాలంలో స్పందించి రక్షించారు. చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన పి.రాణి (తండ్రి:
రాములు) అనే మహిళ మనస్తాపానికి గురై, ఎల్.ఎమ్.డి డ్యామ్ సమీపంలో నిద్రమాత్రలు మింగి మంగళవారం రాత్రి ఆత్మహత్యకు ప్రయత్నించింది. అనంతరం ఆమె స్వయంగా డయల్ 100 కి సమాచారం అందించింది. కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందుకున్న వెంటనే లేక్ అవుట్ పోస్ట్ ఆర్.ఎస్.ఐ రమేష్ , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డ్ శ్రీనివాస్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అపస్మారక స్థితిలోకి వెళ్తున్న రాణిని తక్షణమే రక్షించి, తమ వాహనంలోనే కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని, ఆమె ప్రాణాలకు ముప్పు లేదని వైద్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలను కాపాడిన ఆర్.ఎస్.ఐ శ్రీకాంత్ మరియు సిబ్బందిని సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఆసిఫాబాద్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి )



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రం ఆసిఫాబాద్ లో ఎమ్మెల్యే కోవా లక్ష్మి, కాగజ్నగర్ లో ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగజ్నగర్ లో భారీ ఎత్తున భక్తులు హాజరై శోభయాత్ర నిర్వహించడంతో పట్టణంలోని ప్రధాన వీధులు కాషాయమేయంగా మారాయి. హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లాలోని మండల కేంద్రాలు గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. భక్తులకు మంచినీరు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల ధారణ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# నా పేరు చెప్పి కబ్జాలు, అక్రమ దందాలు చేస్తే ఫిర్యాదు చేయండి

**కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన.**



కరీంనగర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పి ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమ దందాలు చేస్తూ పంచాయతీలు, సెటిల్ మెంట్ల పేరుతో ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సైతం అట్లాంటి పైరవీకారులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేసేవారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇకపై తన పేరు చెబుతూ ఇబ్బంది పెడితే... వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను కోరారు.

# పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



కరీంనగర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి)

కరీంనగర్ జిల్లాలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు గురువారం గంగాధర మండలంలోని టీఎంఆర్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌తో పాటు జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును సమీక్షించి, కేంద్రాల్లో అమలు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరిస్థితిని గమనించిన అదనపు కలెక్టర్, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే పరీక్షలకు హాజరైన, గైర్హాజరైన విద్యార్థుల వివరాలను విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# పెర్కిట్ ఊర చెరువులో భారీగా చేపల మృత్యువాత



ఆర్మూర్, ఏప్రిల్ 02,(వుదయం ప్రతినిధి ) : ఆర్మూర్ మండలం పెర్కిట్ గ్రామం చెరువులో భారీగా చేపలు మృతి చెందడం స్థానికంగా ఆందోళన కలిగించింది. గ్రామస్థుల సమాచారం ప్రకారం, ఇటీవల కొన్ని రోజులుగా చెరువులో నీటి నాణ్యత క్షీణించడంతో పాటు, చెత్త మరియు కాలుష్యపు నీరు చేరడంతో చేపలు మృతి చెందుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల చెరువులో తేలుతూ కనిపిస్తున్న మృత చేపలు గ్రామస్థులను కలవరపెడుతున్నాయి. స్థానికులు చెబుతున్నదేమిటంటే, చెరువులోకి చెత్త, మురుగు నీరు చేరడం ప్రధాన కారణమని భావిస్తున్నారు. ఇదే కాకుండా, వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి కూడా చేపల మృతికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఘటనతో చెరువు పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపించి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని చెరువును పరిశీలించి, కాలుష్యాన్ని నియంత్రించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామస్థుల డిమాండ్ :చెరువులోకి వస్తున్న మురుగు నీటిని ఆపాలిమృత చేపలను తొలగించాలిచెరువు నీటి నాణ్యతను మెరుగుపరచాలిఈ ఘటన పర్యావరణ సమస్యలను మళ్లీ గుర్తు చేస్తూ, చెరువుల సంరక్షణ ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది.

# ఆర్టిజన్ కార్మికుల మహా ధర్నా, వంటావార్పు కార్యక్రమం



గద్వాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గురువారం గద్వాల సర్కిల్ ఆఫీస్ కార్యాలయం ఎదుట విద్యుత్ శాఖలో ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన టివిఏఈ జెఏసి 3వ మహాధర్నా, వంటా వార్పు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా చైర్మన్ కె శివప్రసాద్, కో-చైర్మన్ పరుమాల రాజు, జిల్లా కన్వీనర్లు ఎండి. రఫీ, ఆకుల సతీష్, కో - కన్వీనర్ లోకేష్ రెడ్డి, రాజేంద్ర కుమార్, ట్రెజర్ సుధాకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ అనంత రెడ్డి, రాఘవేంద్ర రావు, జిల్లా సలహా దారు మసుమియా ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి 327 యూనియన్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులు, నాయకులు ధర్నాలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.

డిమాండ్లు

1.ఆర్టిజన్లకు(ాూాజుదీ) సర్వీస్ రూల్స్ అమలు చేయాలి.
2 చదువుల అర్హతను బట్టి ఉద్యోగాలు కల్పించాలి.
3.04-12-2016 మిగిలిపోయిన కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలి.
4.స్పాట్ బిల్డర్లకు జీవో నెంబర్ 11.ప్రకారం వేతనాలు అమలుచేయాలి.

లిఈ ధర్నాలో పాల్గొన్న జెఏసి ఉమ్మడి జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ రాముడు, రవికుమార్, చింతరేవుల సుధాకర్, మద్దిలేటి, ట్రాన్సకో సతీష్ కుమార్, రాధిక, మీనా సుజాత, సానియా ముబీన్, సుజాత, చంద్రమోహన్, కుమార్, వాజీద్, రవి కొండలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం లో జోరు పెంచిన ఎమ్మెల్యే

నిజాంసాగర్, ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి):

అడూర్ నియోజకవర్గ యుడిఎఫ్ అభ్యర్థి సి.వి. శాంత కుమార్ గెలుపే లక్ష్యంగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, అడూర్ నియోజకవర్గ ఏఐసీసీ పరిశీలకులు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. గ్రామస్థాయిలో ప్రచార కార్యక్రమాలను సమన్వయం చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి దృష్టికోణాన్ని వారికి వివరించారు.

తోట లక్ష్మీ కాంతారావు పర్యటనతో అడూర్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

# విద్యార్థులకు వైద్యం అందించడం నా అదృష్టం!




**– డాక్టర్ గోదా విష్ణు వర్ధన్ రెడ్డి**
**కాజీపేట, ఏప్రిల్ 02**
**(వుదయం ప్రతినిధి) :**

హనుమకొండా నాయిని విశాల్ ఫౌండేషన్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగం గ పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం తో కలిసి విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో భాగంగా యస్ అర్ మెడికల్ ఏజెన్సీస్ రాజేందర్ రెడ్డి డొనేట్ చేసిన లక్ష రూపాయల మందులను కూడా విద్యార్థులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ బి చంద్ర మౌళి మాట్లాడుతూ నాయిని విశాల్ ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాలని కొనియాడారు .

విశాల్ ఫౌండేషన్ భాద్యులు విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలకు విశాల్ ఫౌండేషన్ ఎప్పటికి అండగా ఉంటుందని చెప్పారు . నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె విశాల్ ఫౌండేషన్ భాద్యులు డాక్టర్ గోదా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు వైద్య సహాయం అందించడం తన అదృష్టం గ భావిస్తానని పింగిళి కళాశాలలో ఏ అవసరం ఉన్న నాయిని రాజేందర్ రెడ్డి సహకారం తో తీర్చడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు ముఖ్యనంగా విద్యార్థులు నిర్ధిష్టమైన గోల్ ను పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కన్వీనర్ రామకృష్ణ రెడ్డి , సభ్యులు రేణుక , ప్రవీణ్ , పద్మ , శ్రీలత , మాధవి , హెల్త్ క్లబ్ కన్వీనర్ సుభాషిణి , వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ సురేష్ బాబు , అకాడమిక్ కోఆర్డినేటర్ అరుణ , యాన్ యస్ యస్ ప్రోగ్రాం అధికారులు మమతా రత్నమాల , కవిత , యాన్ సి సి అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**సర్పంచ్ పర్సబోయిన నిర్మల లక్ష్మణ్ యాదవ్**
**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 02(వుదయం జిల్లా ప్రతినిధి):**

నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్కపల్లి గ్రామ సర్పంచ్ పర్సబోయిన నిర్మల లక్ష్మణ్ యాదవ్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం ఎన్కపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పర్సబోయిన నిర్మల లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన స్పెషల్ ఆఫీసర్ కొమురయ్య సమక్షంలో గ్రామసభ నిర్వహించారు గ్రామసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిజ్ఞ ను వినిపించి సర్పంచ్ ఆహ్వానంతో రాష్ట్రీయ గీతంతో మొదలు చేసి ప్రభుత్వం అమలుచేసిన వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కార్పోరేట్ విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. రానున్న జూన్ మాసం నుండి ఇన్సూరెన్స్ అమలు, పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్దులకు మధ్యాహ్న భోజనం వంటి అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగినేని శ్రీనివాస్, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి ఒంటేరు సతీష్, మహిళ సంఘాలు, అంగన్వావాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,



# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రైతులకు గిట్టుబాటు ధర బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమే.**
**అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**
**ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రతి ఇంటికి చేరింది.**
**నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**

**ఖానాపురం, ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి):**

మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి మహిళ లను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆశయమని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మహిళాకు తెలిపారు. ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని బుధరావుపేట గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో ప్రజా పాలన గ్రామసభను స్థానిక సర్పంచ్ పెసరు రాణి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి పాల్గొని మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలుపుతూ, గ్రామంలోని అర్హులైన ఇండ్లులేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ పథకంలో ఇండ్లను మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలుపుతూ, గ్రామంలోని 47 ఇండ్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలుపుతూ, గ్రామంలో నూతనంగా 244 రేషన్ కార్డులను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనని కొనియాడారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం నా దేయమని ఎమ్మెల్యే దొంతి ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలో ఒకరికి ఏదో రూపంలో సంక్షేమ పథకాలు అందినట్లు తెలుపుతూ గ్రామాల అభివృదే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులు పనిచేయాలని అదన 1పు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమలో ఆర్డిఓ ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు , జిల్లా మైనారిటీ అధికారి రమేష్ , డీఎంహెజ్ఓ సాంబశివరావు, తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, సివిల్ సప్లై డిటి సంధ్యా రాణి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యర్ల జగన్మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే లాల్ సాహెబ్, ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, బ్లాక్ నాయకుడు గిరగాని నరసయ్య, నజీర్, లింగన్న, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం



**మహాదేవపూర్ ఏప్రిల్, 02**
**(వుదయం ప్రతినిధి)**

టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయినా రాజ్ సదవల్ ను చంద్రుపల్లి గ్రామ సర్పంచ్ గుర్సింగ బాపు పాలక వర్గం గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో సన్మానించారు ఈ సందర్బంగా సర్పంచ్ గుర్సింగ భాపు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకా రాష్ట్ర లెవల్లో పదవులు పొందాలని కోరారు టీపీసీసీ సాంస్కృతిక సేన ని మరింత బలోపేతం చేసి ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలపై ప్రజా పాలనా పై పాటలు రాస్తూ పాడి రాష్ట్ర లో మరియి జిల్లలో ఉన్న ప్రజలందరిని చైతన్య పరిచలని సూచించారు జిల్లా స్థాయిలో మారుమూల ప్రాంతమైన రాజ్ సదవల్ కు అవకాశం కల్పించినందుకు మంత్రి శ్రీధర్ బాబు కు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్తన్న కు,సర్పంచ్ గుర్సింగ బాపు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలం స్వర్ణలత, గ్రామ కార్యదర్శి సురేష్ వార్డ్ సభ్యులు సోదారి జ్యోతి పూతల రజిత ఆలం మాదవి గోమాస సంతోష్ లు పాల్గొన్నారు.

# మన గ్రామం... మన బాధ్యత




**జిల్లా ఎస్పీ శబరీష్**
**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 2**
**వుదయం జిల్లా ప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా 42 గ్రామ పంచాయితీల లో, 13 వార్డులలో హెల్మెట్ ధరించాలానే నియమం 100% అమలు.

హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించిన గ్రామస్థులు, వార్డు ప్రజలు.

ఈ రోజు, ఏప్రిల్ 2 నుండి జిల్లాలో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలు మరియు వార్డులలో హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడం జరిగింది

జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 42 గ్రామ పంచాయతీలు మరియు 13 వార్డులలో ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా 100% అమలు చేస్తూ, అన్ని గ్రామాలలో విస్తృతంగా ర్యాలీలు నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని హెల్మెట్ వినియోగంపై చైతన్యం కల్పించారు.

ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా 100% అమలు చేశారు. గ్రామాల్లోకి హెల్మెట్ లేకుండా ప్రవేశం లేదని సూచిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా, ఇప్పటి వరకు జిల్లాలోని 12 గ్రామాలలో 58 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ఆయా గ్రామాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచడం జరిగింది. ఈ చర్యల ద్వారా గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు, రోడ్డు భద్రత నియమాల అమలుకు కూడా సహకారం అందుతోంది.

ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్ పలు గ్రామాలలో సందర్శించి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, యువత, మహిళలు మరియు ప్రతి గ్రామస్థుడికి జిల్లా పోలీస్ శాఖ తరపున మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఇక్కడితో ఆపకుండా, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ మరిన్ని గ్రామాలకు విస్తరించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ వినియోగాన్ని అలవాటు చేసుకుని, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శం

**-వడ్లకొండలో ఘనంగా వర్ధంతి వేడుకలు.**
**-పేదల హక్కుల కోసం పోరాడిన మహావీరుడికి నివాళులు.**
**పర్వతగిరి ఏప్రిల్ 2**
**( వుదయం ప్రతినిధి ):**



రాచరిక వ్యవస్థలో జమిందార్లు, జాగీర్దారుల అరాచకాలను తట్టుకోలేక మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి సామాన్య ప్రజల హక్కులను కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ అన్నారు.

గురువారం పర్వతగిరి మండలం వడ్ల కొండ గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ వడ్లకొండ గౌడ సంఘం అధ్యక్షులు పట్టపురం బిక్షపతి గౌడ్, ఉపాధ్యక్షులు బండి రాజు గౌడ్ తదితరులతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలపై జరిగిన అన్యాయాలపై విరోచితంగా పోరాడిన గొప్ప యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. గెరిల్లా యుద్ధంతో గోల్కొండ కోటను జయించిన ధైర్యవంతుడు ఆయనని, బహుజనుల అభ్యున్నతికి అపార కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పట్టాపురం బిక్షపతి గౌడ్, బండి రాజు గౌడ్ సొసైటీ ఉపాధ్యక్షులు, కుల పెద్దలు పట్టాపురం ఎల్లగౌడ్, రంగు సమ్మయ్య గౌడ్ ,పట్టాపురం దేవేందర్ గౌడ్, పల్లె ప్రకాష్ గౌడ్, పట్టాపురం రమేష్ గౌడ్, మూడెం రమేష్ మందపురం ప్రభాకర్ గౌడ్, పల్లె ఎల్ల గౌడు , మధ్యల రాజు గౌడ్, మందాపురం బిక్షపతి గౌడ్, రంగు కుమారస్వామి గౌడ్, పట్టాపురం రాజు గౌడ్, అశోకు గౌడ్ సునీల్ గౌడ్ అనిల్ గాడు శ్రీధర్ గౌడ్, ముంజాల సమ్మయ్య గౌడ్ పట్టాపురం కుమారస్వామి గౌడ్, పట్టాపురం సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన -మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పర్వతగిరి,ఏప్రిల్ 2 ( వుదయం ) :**

పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం కీ"శే రంగు కరుణాకర్ శ్రీమతి దంపతులకు పుత్రిక రంగు సమన్విత శ్రీరామ్ వివాహ వేడుకలు పర్వతగిరి జేఆర్ఆర్ గార్డెన్స్ లో జరిగిన శుభాకార్యమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో యం. మనోజ్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ & మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్, మండల నాయకులు రంగు కుమార్ (ఫెర్టిలైజర్ ) మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## విజయాలు అందుకోవాలంటే కష్టపడి చదవడం నేర్చుకోవాలి




**సర్పంచ్ పర్శబోయిన నిర్మల లక్ష్మణ్ యాదవ్**
**మహాదేవపూర్ ఏప్రిల్ 02(వుదయం ప్రతినిధి):**

విద్యార్థులు ఉన్నతమైన విజయాలు అందుకోవాలంటే కష్టపడి చదవడం నేర్చుకోవాలి అని ఎన్కపల్లి గ్రామ సర్పంచ్ పర్శబోయిన నిర్మల లక్ష్మణ్ యాదవ్ అన్నారు మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాలుగా మారి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ దంపతులను ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్షణాలు ఏర్పరచుకొని భవిష్యత్తులో మంచి అధికారులుగా ఎదిగినప్పుడే తల్లిదండ్రులకు గురువులకు గ్రామ ప్రజలకు పాలకులకు ఎనలేని ఆనందం కలుగుతుందని అన్నారు ఉన్నతమైన విజయాలు అందుకోవాలంటే కష్టపడి చదవడం నేర్చుకోవాలని అన్నారు. ఫోన్లు,
టీవీలకు దూరంగా ఉండి చదువుకున్నప్పుడే జీవితంలో అధికారులుగా ఉండే అవకాశాలు మీకు అందుతాయని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగినేని శ్రీనివాస్ వార్డ్ మెంబెర్స్ కార్యదర్శి ప్రధాన ఉపాధ్యారాయులు సరిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో వ్యత్యాసం చూపకుండా ప్రజలందరికీప్రయోజనం

**-సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్**
**పర్వతగిరి ఏప్రిల్ 2**
**( వుదయం ప్రతినిధి ):**



పర్వతగిరి మండలం జమాల్ పురంలో సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించిన సందర్భంగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో 99 రోజుల కార్యచరణలో భాగంగా, సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ మాట్లాడుతూ ....

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, సన్న ఒడ్లకు బోనస్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు, ప్రజలందరికీ జీవిత బీమా , దివ్యాంగులైన విద్యార్థులకు ఎలక్ట్రికల్ వాహనాలు లాంటి అనేక సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రజలకు అందిస్తున్నట్టు ఆయన వివరించారు. అదే విధంగా తాను గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి కేతమ్మ, వార్డు సభ్యులు నాయక రాజేందర్, జిల్లా రాజబాబు, జున్ను సమ్మక్క, కారింగుల నర్సయ్య, కడవెండి జయమ్మ, చామంతుల మౌనిక, గొర్రెకుంట రఘు, స్పెషల్ ఆఫీసర్ రాజు, ఎలక్ట్రిసిటీ నుండి, లైన్ ఇన్స్పెక్టర్ శోభన్, కార్యదర్శి అనిత, ఐ టి డీ ఏ రెసిడెన్సియల్ స్కూల్/ కాలేజీ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ ఆశా వర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్, సీ ఏ, మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళిక కార్యచరణ

## సర్పంచ్ మహబూబ్ సింగ్ పాల్




**చెన్నారావుపేట ఏప్రిల్ 2**
**(వుదయం న్యూస్ ప్రతినిధి):**

చెన్నారావుపేట
మండలం ,చెరువు కొమ్ము తండ గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈరోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో జరిగిన గ్రామ సభలో సర్పంచ్ మహబుబ్ సింగ్ పాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని వర్ణించారు ఎందుకంటే సంక్షేమ పథకాలన్నీ మన గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు సంబంధించిన విధంగా అమలు చేస్తున్నారని వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డులు ,సన్న బియ్యం ,500 కే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,ఇందిరమ్మ ఇండ్లు ,సన్నవడ్లకు బోనస్ ,వడ్డీ లేని రుణాలు ,ఇందిరమ్మ కుటుంబ భీమా లాంటి పథకాలు మనలాంటి గ్రామీణ పేద ప్రజలకు సంబంధించినవే .గత పాలకులు ఇటువంటి పథకాలను అమలు చేయలేక పోయారు

అంతేకాకుండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న త్రాగునీరు ,రోడ్లు, పరిశుభ్రత ,వీధిలైట్ల విషయంలో గ్రామ ప్రజల నుండి సమస్యలను స్వీకరించి వాటికి తరితంగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొర్ర మోహన్ స్పెషల్ ఆఫీసర్ ఓరుగంటి కట్టయ్య వార్డు సభ్యులు రవి ,స్వామి పంచాయితీ కార్యదర్శి లక్ష్మీదేవి పాఠశాల హెచ్ఎం వెంకన్న అంగన్వాడి టీచర్లు రాణి ,మంజుల ఆశా వర్కర్ సునీత మరియు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు

## ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికతో వార్డుల్లో అభివృద్ధి దిశగా అడుగులు

**-99 రోజుల కార్యక్రమంలో భాగంగా 12 వార్డుల్లో వార్డు సభలు.**
**-సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన చైర్పర్సన్ సారంగపాణి.**
**వర్ధన్నపేట,ఏప్రిల్ 02**
**( వుదయం ప్రతినిధి ) :**



వర్ధన్నపేట పురపాలక సంఘం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం 12 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించబడ్డాయి. ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ పాలకుర్తి సారంగపాణి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు విపులంగా వివరించి, వాటి ప్రయోజనాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డు సభలు కీలక వేదికలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇ. సుధీర్ కుమార్, వైస్ చైర్మన్ నేతవత్ శిభారాణి పాల్గొన్నారు. వివిధ వార్డుల్లో బెజ్జం పాపారావు, బానోతు జ్యోతి, గుజ్జ వీర రాఘవరావు, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, సిలువేరు కుమార స్వామి, తిరుపెల్లి వాణి తదితర కౌన్సిలర్లు వార్డు సభలను నిర్వహించారు.

# ప్రతి ఇంటికి తాగునీరు లక్ష్యం

# నల్లబెల్లిలో వాటర్ ట్యాంక్ పునఃప్రారంభం

**-వేసవికాలంలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు.**
**-సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్.**
**వర్ధన్నపేట ఏప్రిల్ 02,**
**( వుదయం ప్రతినిధి ):**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక గ్రామసభ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గత ఐదేళ్లగా నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న వార్డులో వాటర్ ట్యాంక్, బోర్ బావుల మరమ్మత్తులు పూర్తి చేసి పునఃప్రారంభించారు.ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ కలిసి ట్యాంక్‌ను ప్రారంభించారు. వేసవికాలంలో ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టామని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ...ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ పనులు చేపడుతున్నామని చెప్పారు. మోటార్ల మరమ్మత్తులు, ట్యాంకుల పునరుద్ధరణ, కాలువల శుభ్రత, పైప్‌లైన్ లీకేజీల నివారణ వంటి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్, వార్డు సభ్యులు మహమ్మద్ జమీలాభి, బిర్రు సబిత, ముత్యం రేణుక, బిర్రు రేణుకతో పాటు గ్రామ పెద్ద పాల్గొన్నారు

## 16 వార్డు పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**కౌన్సిలర్ బండి శ్రీధర్..**
**పరకాల ఏప్రిల్ 2**
**(వుదయం ప్రతినిధి ):**

పరకాల 16 వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా 16వ వార్డు ప్రజలు పండుగ వాతావరణం తలపించే పద్ధతిలో స్థానిక ఎఫ్ జె గార్డెన్లో వార్డు సభ నిర్వహించబడింది.ఇందులో భాగంగా అభివృద్ధి పనులు వెల్ఫేర్ స్కీమ్స్ అమలులో భాగంగా రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సన్నరకం వరికి బోనస్ చేయూత పెన్షన్స్ .కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కొత్త రేషన్ కార్డులు కొత్త ఇందిరమ్మ ఇల్లు వడ్డీ లేని రుణాలు. మొదలగు కార్యక్రమాలు చర్చించి దరఖాస్తులు స్వీకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గత ప్రభుత్వం 10 సంవత్సరాలు చేయలేని పనులు ఈ ప్రజా పాలనలో గౌరవ ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ అంజయ్య వార్డ్ఆఫీసర్ రవి ఏ ఈ రంజిత్ కుమార్ హౌసింగ్ ఏఈ సౌమ్య ఆర్పి సునీత ఆశా వర్కర్స్ అంగన్వాడి టీచర్ 16వ వార్డు ప్రజలకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినం

## అభయాంజనేయ ఆలయానికి
# 10 తులాల వెండి బహూకరణ



**నారాయణపేట (వుదయం ప్రతినిధి)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గౌడుగు గేరి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి బట్టి కృష్ణ కుమారుడు బట్టి శ్రీ కిషన్ పది తులాల వెండిని గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా బహూకరణ చేశారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పోషల్ వెంకట్ రాములు(9705001009), పూజారి శివానంద్ (7981836129),చేతుల మీదుగా బహూకరణ చేశారు. అంతకంటే ముందు తెల్లవారుజాము నుండి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నారాయణ పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి, నాగమ్మ మాణిక్యప్ప, గొల్ల రవి , శ్వేతా వెంకటేష్ గౌడ్, లతోపాటు కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు మిర్చి వెంకటయ్య, పళ్ళ గోపాలకృష్ణ, పళ్ళ వెంకట్ రాములు, డబ్బా నారాయణ, కావాలి రాజు, సంజు ప్రకాష్, యాదగిరి నగేష్, పోషల్ నారాయణ, గౌడుగు లక్ష్మణ్, అశోక్ ,సంతోష్ , పళ్ళ హనుమంతు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనే
# లక్ష్యం తోనే గ్రామ సభలు
## శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్: వుదయం ప్రతినిధి:** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు అరుహులైన అందరికీ అందాలనే లక్ష్యం తో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామం లో గ్రామ సభలు నిర్వహిస్తున్నదని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మోమిన్ పేట్ మండలం బూర్గుపల్లి, అమ్రాది కలాన్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభ ల్లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి ఫలాలు గ్రామాల లోని అరుహు లైన ప్రజలకు అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు.ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, ప్రజలకు వివరించడంతో పాటుగా అవసరాలను తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు స్వయంగా గ్రామాలకు వస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మీ పథకంలో అక్కా చెల్లెల్లకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నమని, ఇప్పటి వరకు మహిళలు పదివేల కోట్ల రూపాయల ప్రయాణాలు చేశారని స్పీకర్ తెలిపారు. 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలెండర్, గృహ జ్యోతి పథకంలో పేదల ఇళ్ళకు ఉచిత విద్యుత్తు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షలకు పెంపు ఇలా అనేక పథకాలు ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని స్పీకర్ తెలిపారు. ఈ ఏడాది నుండి రాష్ట్రంలోని కుటుంబాలన్నింటికి భరోసా ఉండాలనే ఉద్యేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడికి వెళ్ళే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, ఆకలితో ఉండొద్దనే ఉద్యేశంతో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం పూట అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు అదేవిదంగా ఇంటర్ మీడియట్ విద్యార్థులకు కూడా మద్యాహ్న భోజన సౌకర్యాన్ని అందిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థుడు కాబట్టి ఒక వైపు గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ మరోవైపు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.ఇప్పటికే రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని స్పీకర్ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ,పదేళ్ల తర్వాత అరుహు లందరికీ రేషన్ కార్డులు , అదే విధంగా పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని స్పీకర్ తెలిపారు. స్వంత స్థలం లేకపోతే పేదలకు స్థలం ఇచ్చి ఇళ్ళు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యువతకు డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీతో పాటు ప్రవేటు రంగంలో 15 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని స్పీకర్ తెలిపారు.గత ప్రభుత్వం చేసిన అప్పులు లేకపోతే ప్రభుత్వంలో తులం బంగారం వచ్చేది, అక్కా చెల్లెల్లకు నెలకు 2,500 రూపాయలు వచ్చేవి, పెన్షన్లు పెరిగేవనీ స్పీకర్ అన్నారు.

వచ్చే ఎన్నికల నాటికి మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 2500 రూపాయలు ఇయ్యకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగమని త్వరలోనే కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని స్పికర్ తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క రోడ్డు వేయలేదని, 600 కోట్ల నిధుల తో రోడ్లు వేయించి నట్లు స్పీకర్ తెలిపారు.ప్రతి గ్రామంలో 50 లక్షలతో సిసి రోడ్లు వేయించి నట్లు ఆయన తెలిపారు.వికారాబాద్ ప్రాంతానికి నీళ్ళు రాకుండా గత ప్రభుత్వ పెద్దలు అడ్డు పడి ప్రాణహితచేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను ఆపారని స్పీకర్ ఆరోపించారు.కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించిప్రాంతానికి సాగునీరు అందించ నున్నట్టు ఆయన తెలిపారు. వేసవి కాలం లో గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్త కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పీకర్ ఆదేశాలు జారీ చేశారు.గ్రామాల్లో స్మశానవాటికలకు వెళ్ళడానికి రోడ్డు అడిగారని, వెంటనే మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో నిజాం నవాబుల కాలంలో భూముల సర్వే జరిగిందని మళ్ళీ తొంబై ఏళ్ళ తరువాత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం ఆద్వర్యంలో భూముల రీ సర్వే జరుగుతుందని స్పీకర్ తెలిపారు. ఇప్పుడు ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి భూములను సర్వేచేసి సరిహద్దులు నిర్ణయిస్తారని ఆయన తెలిపారు. ప్రతి సర్వే నెంబర్ కు మ్యాప్ ఇస్తారని ఇదంతా పట్టదారుల ముందే, వారి అనుమతి తోనే జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం తహసీల్దార్ రవీందర్, ఇంచార్జ్ ఎంపీడీవో రాజ మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచులు వరప్రసాద్ రెడ్డి, శంకరప్ప, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరిస్తే నమ్మకండి: సైబర్ క్రైమ్ డీఎస్పీ

**సిద్దిపేట, వుదయం ప్రతినిధి** సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల విశ్రాంత ఉద్యోగులు మరియు జిల్లా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట సైబర్ క్రైమ్ డీఎస్పీ జి. శ్రీనివాసు సూచించారు. 'సైబర్ జాగ్రూక్త దివాస్'ను పునస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 'మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ ఫర్ సీనియర్ సిటిజన్'లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు వాట్సాప్, స్కైప్ ద్వారా పోలీసు అధికారులమని ఫోన్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. "మీ పేరు మీద డ్రగ్స్ ఉన్న కొరియర్ వచ్చిందని, మీ నెంబర్ ద్వారా మహిళలను వేధిస్తున్నారని బెదిరిస్తూ 'డిజిటల్ అరెస్ట్' చేస్తున్నామనే కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. అసలు చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదు. ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే భయపడకుండా వెంటనే కట్ చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా క్రిప్టో, స్టాక్ మార్కెట్ , ఎగుమతులు మరియు స్టార్టప్ లలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ వచ్చే సందేశాలను నమ్మవద్దని హెచ్చరించారు. మొదట చిన్న మొత్తంలో లాభాలు చూపించి, ఆ తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టించి మోసం చేస్తారని వివరించారు.బ్యాంక్ అధికారులమని ఫోన్ చేసి కేవైసీ , పాన్ కార్డ్ అప్‌డేట్ చేయాలని కోరితే స్పందించవద్దని డీఎస్పీ కోరారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే ఏపీకే ఫైల్స్ గానీ, లింకులు గానీ ఓపెన్ చేస్తే మీ ఫోన్ రిమోట్ యాక్సెస్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్తుందని, తద్వారా మీ బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయాలని లేదా www. cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారిక పేజీలోని చాట్‌బాట్ ద్వారా కూడా కేసు నమోదు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.






## శోభాయమానంగా హనుమాన్ జయంతి

**పటాన్చెరు ( వుదయం):** పటాన్చెరు పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు శోభాయమానంగా జరుగుతున్నాయి. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధి లోని గౌతమ్ నగర్, మహాదేవుని ఆలయం, చైతన్య నగర్, నర్ర బస్తి, శాంతినగర్, జెపి కాలనీ పంచముఖి హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం పంచముఖి హనుమాన్ దేవాలయం వద్ద వీర హనుమాన్ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

## ట్రాన్స్ఫారం ప్రారంభించిన సర్పంచ్



**వట్టిపల్లి (వుదయం ప్రతినిధి)** మండల పరిధిలోని పోతులబొగూడ గ్రామంలో సర్పంచ్ ముద్దపురం రాజు 25 కే.వి కొత్త డిటిఆర్ ను బిగించడం జరిగింది నిన్నటి వరకు విద్యుత్ సమస్యతో లో వోల్టేజ్ తో సమస్య ఉన్నందున గ్రామస్తులు తమ దృష్టికి ఈ సమస్యను తీసుకురావడంతో పై అధికారుల సహకారంతో మాట్లాడి లో వోల్టేజ్ ఉన్నందున 25 కే బుడ్డిని ఈరోజు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోతులబొగుడ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ నాయకులు వీరన్న యాదగిరి సంగిశెట్టి శ్రీకాంత్ అనిల్ శివయ్య ప్రభు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ పై కలెక్టర్ సీరియస్

**వుదయం, సిద్ధిపేట బ్యూరో** విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయంలో రాజీ పడొద్దని, హాస్టల్ వార్డెన్ నుండి ఉపాధ్యాయుల వరకు అందరూ విధుల్లో సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు. అలాగే ఎవరైనా ఇష్టానుసారంగా వ్యవహరించినా తాను ఉపేక్షించబోనని హెచ్చరించారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, పప్పు, బెండకాయ, రసం, పెరుగులను పరిశీలించారు. కూరల నాణ్యత మెరుగుపరచాలని చేసిన కూరలు దాదాపు 40 మంది విద్యార్థులకు సరిపోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం కొలత ప్రకారం ఆహార సరుకులను అందిస్తూ ఆహార పదార్థాలు విద్యార్థులకు సరిపడేంత, రుచికరంగా వండాలని మీ ఇష్టానుసారంగా ఏదో ఒక కూరతో సరి పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కూర సరిపడినంత వండలేదని హాస్టల్ వార్డెన్ పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డిసిఒను ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయంలో రాజీ పడవద్దని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హాస్టల్ వార్డెన్ నుండి ఉపాధ్యాయులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.



## 'సిద్ధిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర' మెగా జాబ్ మేళా



**సిద్ధిపేట (చిన్నకోడూర్), వుదయం ప్రతినిధి)** నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థినులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచించారు. గురువారం చిన్నకోడూర్ మండలం పెద్దకోడూర్ గ్రామంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ఆమె స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. తెలియని వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయడం, వ్యక్తిగత ఫోటోలు మరియు సమాచారాన్ని పంచుకోవడం ప్రమాదకరమని సీపీ హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలని, ఏదైనా ఆపద ఎదురైతే భయం వీడి వెంటనే డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిని ఆత్మరక్షణ విద్యల్లో ప్రావీణ్యం సంపాదించాలని పిలుపునిచ్చారు.నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఏప్రిల్ నెలలోనే సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సీపీ వెల్లడించారు. ఈ మేళాలో 100కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, సుమారు 1400కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.సమావేశం అనంతరం సీపీ విద్యార్థినులతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. కెరీర్ గైడెన్స్, చట్టాలపై అవగాహన మరియు వ్యక్తిగత భద్రతకు సంబంధించి విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె ఓపికగా సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో శ్రమించి విజయం సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత, రూరల్ సి.ఐ. శ్రీను, స్థానిక ఎస్.ఐ. చంద్రమోహన్, అధ్యాపక బృందం, పోలీస్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.



## సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి రాజనర్సింహ




**సంగారెడ్డిజిల్లా ప్రతి నిధి , వుదయం** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని , పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గ్రామసభ తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ.3.50 కోట్ల రుణాలు అందించగా, రూ.2.50 లక్షల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు భీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు చెప్పారు.అల్మాయిపేట గ్రామంలోని సర్వే నం. 513లో కొత్త కాలనీ ఏర్పాటు చేస్తే రహదారులు, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు, ఇళ్ల నిర్మాణం వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, హైవే నుండి అల్మాయిపేట-కొన్యాల వరకు బీటీ రహదారి, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేస్తామని తెలిపారు.మంజూరైన 7 ఇందిరమ్మ ఇళ్లలో 4 మాత్రమే నిర్మించబడిన నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వ్యక్తిగతంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారికి కొత్తగా ఇళ్ల మంజూరు కూడా చేస్తామని తెలిపారు. అందోల్ ప్రాంతంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని కోరారు. ఆందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల స్థాపన జరుగుతుందని, సంగుపేట గుట్ట వద్ద రెండు మూడు పరిశ్రమలు రానున్నట్లు వెల్లడించారు.

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహ నిర్మాణానికి మంత్రి, శంకుస్థాపన చేశార అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కు వినతి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 02(వుదయం)** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మద్యం షాపులు అమ్మకాలను ఏప్రిల్ 15వ తేదీ నాడు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని అంబేద్కర్ సంఘం నారాయణఖేడ్ నియోజకవర్గం బాధ్యులు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి కి వినతిపత్రం అందించి విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ జయంతి రోజున మద్యం అమ్మకాలను నిలిపివేసి అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నడుచుకోనే విధంగా కృషి చేయాలని అందులో విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ సంఘం సభ్యులు ఇచ్చిన విజ్ఞప్తి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు పంపిస్తానని సబ్ కలెక్టర్ ఉమా హారతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగం బాధ్యులు అనుముల తుకారాం, బి తుకారం, బి మనోహర్ ,బి రాజు, బి యాదయ్య ,కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ ఈఎంటి డే వేడుకలు




**నారాయణపేట (వుదయం ప్రతినిధి)** అత్యవసర సమయంలో ఈఎంటి అందించే ప్రథమ చికిత్సే, ప్రాణ రక్షణకు కీలకపాత్ర అవుతుంది అని డిఎంహెచ్ఓ డాక్టర్ జయ చంద్రమోహన్ అన్నారు. ఈఎంటి డే అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రాత్రి - పగలు అనే తేడా లేకుండా, ప్రాణం కోసం పోరాడుతున్న ప్రతి క్షణంలో ముందుండి అచంచలమైన అంకితభావంతో, అప్రమత్తతతో ప్రజల ప్రాణాలను కాపాడే మహోన్నత సేవలో నిరంతరం నిమగ్నమై ఉన్న మా 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈఎంటి యోధులకు ఆయన హృదయపూర్వక వందనాలు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో క్షణాల విలువను అర్థం చేసుకుని, వేగవంతమైన స్పందనతో ప్రాణాలను రక్షిస్తూ, మానవత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్న ఈ ఈఎంటి సిబ్బంది సేవలు అమూల్యమైనవి మాత్రమే కాదు సమాజానికి ఒక గొప్ప భరోసా, ఒక జీవనాధారం అని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా 108 ఆఫీస్ నారాయణపేట జిల్లా ఆసుపత్రిలో ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి, ప్రతి ఒక్క ఈఎంటి కు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అపారమైన సేవా త్యాగానికి మా ఘనమైన అభినందనలు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవి , డిస్టిక్ కోఆర్డినేటర్ సునీల్ కుమార్ ,108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పథకాలపై ప్రజల హర్షం

**సిద్ధిపేట (జగదేవపూర్), వుదయం ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో సర్పంచ్ కుకునూరు కృష్ణ అధ్యక్షతన 'ప్రజా పాలన' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు హాజరై ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. గ్రామ సభలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రుణమాఫీ, గృహ లక్ష్మి మరియు గృహజ్యోతి పథకాల లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఒక్కొక్కటిగా ప్రజలకు వివరించారు. ఇదే సమయంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. సొంతింటి కల నెరవేరిన వేళ: ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు నిర్మించుకుని ఇప్పటికే గృహప్రవేశం చేసిన గోదల సుజాత, రాచమల్ల రేణుక తమ సంతోషాన్ని సభలో పంచుకున్నారు. ప్రభుత్వం మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తే పేదలకు మరింత మేలు జరుగుతుందని గ్రామస్తులు కోరారు. అలాగే, కొత్త పెన్షన్ల మంజూరుపై వృద్ధులు, మహిళలు విజ్ఞప్తి చేశారు. ఫ్లెక్సీపై స్వల్ప వివాదం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ ఫోటో లేదని కొందరు ప్రశ్నించగా.. అధికారులు స్పందిస్తూ ఫ్లెక్సీపై ఉన్న ఫోటోను వారికి చూపించారు. వివరాలు సరిగ్గా చూడకుండా మాట్లాడవద్దని అధికారుల సూచించడంతో వివాదం సర్దుమణిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సతీష్, ఉప సర్పంచ్ రామచంద్రం, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి, నారాయణ, బయ్యారం శ్రీను, గౌడుగు మాధవి, ఐలేని, దేశెట్టి భాస్కర్, జూపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తులాభారంతో భక్తుల మొక్కులు

**నారాయణపేట టౌన్ వుదయం ప్రతినిధి** నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం జట్టీ హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాల సందర్భంగా ఉదయం ఆలయంపై కాషాయ ధ్వజారోహణం చేశారు. అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకం,విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.లోకకళ్యాణం కోసం హోమం జరిపారు. అనుగ్రహంతో సంతానం కలిగిన భార్యా భర్తలు తమకు కలిగిన సంతానం చిన్నారులకు స్వామి వారి ఆలయం ముందు బంగారం(బెల్లం)తో నాణేలతో,లడ్డు తో తులాభారం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో జరిపే హోమంలో కూర్చుని సంతానం కలగాలని మొక్కుకున్న భార్య భర్తలు వచ్చే ఉత్సవాల నాటికి స్వామివారి అనుగ్రహంతో సంతానం కలుగుతుందన్న విశ్వాసం స్వామి వారి భక్తులకు ఉంది.ఈ సారి అలా సంతానం కలిగిన 63 మంది చిన్నారులకు స్వామి వారి ముందు తులాభారం వేసి మొక్కులు తీర్చుకున్నారు.